This Question Paper contains 4 Printed Pages + 1 Map.

**1129**

# 22T (A)

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

## SOCIAL STUDIES, Paper-II

*(Telugu Version)*

**Parts A and B**

Time : 2.45 Hours] [Maximum Marks : 40

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో *(Part-A, B)* రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే *Part-A* తో పాటు *Part-B* పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము *(Part-A, B)* చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. *Part-A,* లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. *Part-B* లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. *Part-A* లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ – III లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

### PART – A

Time : 2 Hours Maximum : 30 Marks

#### SECTION-I

4×1=4

గమనిక : 1. ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు

1. ఆర్థిక మాంద్యంలో సంభవించే ఏవేని రెండు పరిణామాలు రాయండి.
2. సైనిక వాదం అనగా నేమి ?
3. "ఐక్యరాజ్య సమితి నాలుగు సిద్ధాంతాల ఆధారంగా ఏర్పడిన ప్రపంచ ప్రభుత్వం లాంటిది." ఆ నాలుగు సిద్ధాంతాలు ఏవి ?
4. యుద్ధాలకు వ్యతిరేకంగా రెండు నినాదాలు రాయండి.

## SECTION-II

**5×2=10**


గమనిక : 1. ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి. 2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

5. భారతదేశంలో బ్రిటీషు వారు "విభజించు పాలించు" సూత్రాన్ని ఎలా అమలు చేశారు ?


6. స్వతంత్ర నైజీరియా ఎదుర్కొన్న పర్యావరణ సమస్యలు ఏవి ?

7. వియత్నాంను ఉదాహరణగా తీసుకుని జాతీయోద్యమంలో పాఠశాల విద్య పాత్రను వివరించండి.

8. క్రింద ఇవ్వబడిన గ్రాఫును పరిశీలించి మీ విశ్లేషణను రాయండి.




9.




ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వు.

(1) జపాన్ నియంత్రణలో లేని ఏవేని రెండు దేశాలు ఏవి ? (2) డచ్ ఈస్ట్ ఇండీస్ అనేది ఏ దేశ పూర్వ నామం ?

## SECTION-III

4×4=16

గమనిక : 1. ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు జవాబులు రాయుండి.

2. ప్రతి ప్రశ్నకు నాల్గు మార్కులు.

10. (A) రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీలో నాజీలు అనుసరించిన విధానాలు ఏవి ?

లేదా


(B) చైనాలో భూసంస్కరణలను ఏ విధంగా అమలు చేసారు ?

11. (A) "20 వ శతాబ్దం ఎన్నో ఆశలు, ప్రయోగాలు, ప్రమాదకర పరిణామాల సమ్మేళనం." – సమర్థింపుము.

లేదా

(B) "కొత్తగా ఏర్పడిన భారతదేశంలో సంస్థానాల విలీనం ఒక సవాలుగా పరిణమించింది" – వ్యాఖ్యానించండి.

12. (A) ఇవ్వబడిన గ్రాఫ్‌ను పరిశీలించి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.




(i) పై గ్రాఫ్ ఏమి తెలియజేస్తుంది ?

(ii) ఏ శతాబ్దంలో యుద్ధ మరణాలు ఎక్కువగా ఉన్నాయి ?

(iii) "ప్రతి 1000 మందికి మరణాలు" ఏ శతాబ్దంలో తక్కువగా ఉన్నాయి ?

(iv) యుద్ధాలను నివారించడానికి రెండు సూచనలు వ్రాయండి.

(B) ఇవ్వబడిన గ్రాఫ్‌ను పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

సమయ రేఖ

| | |
|---|---|
| రష్యాలో సమాజవాదముపై వాదానువాదములు జరగటం | • 1850s - 1880s |
| రష్యన్ సోషల్ డెమొక్రాటిక్ వర్కర్స్ పార్టీ ఏర్పడింది | • 1898 |
| రక్తమయమైన ఆదివారము మరియు తిరుగుబాటు జరగటం | • 1905 |
| మార్చ్ 2న ట్సార్ పరిత్యాగము, అక్టోబర్ 24 న పెట్రొగ్రాడ్‌లో బోల్షెవిక్ విమర్శనము | • 1917 |
| పౌర యుద్ధం | • 1918-20 |
| కోమింటర్న్ ఏర్పడటం | • 1919 |
| సమిష్టివాదము ప్రారంభమవుట | • 1929 |

(i) ప్రపంచంలో మొదట సామ్యవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన దేశం ఏది ?

(ii) రష్యాలో పౌర యుద్ధం ఎందుకు సంభవించింది ?

(iii) రష్యా చక్రవర్తిని ఏమని పిలుస్తారు ?

(iv) సామ్యవాద భావాలను అభివృద్ధి పరచడానికి ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సంస్థ పేరేమిటి ?

13. ఇవ్వబడిన ప్రాంతాలను ప్రపంచపటంలో గుర్తించండి.

**Group – A**

1. ఇటలీ 2. చైనా 3. ఇండోనేషియా 4. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

లేదా

**Group – B**

1. ఆసియా లోని ఫ్రెంచి వారి వలస దేశం. 2. యొరుబా తెగ గల దేశం.

3. మొదటగా అణుదాడికి గురైన దేశం. 4. మొదటిగా పారిశ్రామిక విప్లవం సంభవించిన దేశము.

This Question Paper contains 4 Printed Pages.

**1130** **22T (B)**

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

## SOCIAL STUDIES, Paper-II

*(Telugu Version)*

**Parts A and B**

Time : 2.45 Hours                                                            Maximum : 40 Marks

| విద్యా ప్రమాణం | AS 1 16M | | | | | AS 2 4M | AS 3 6M | | AS 4 4M | | | AS 5 6M | | AS 6 4M | | | మొత్తం 40M | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న సంఖ్య | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 8 | 12 | 3 | 6 | 30-31 | 9 | 13 | 4 | 7 | 32-33 | 33 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు :...................................................... క్రమ సంఖ్య : ..............................

**PART – B**

Time : 30 Minutes                                                            Maximum : 10 Marks

### Section – IV

విద్యార్థులకు సూచనలు :

(1) ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి. **20 × ½ = 10**

(2) (పార్ట్–బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్–ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(3) ప్రతి ప్రశ్నకు ½ మార్కు

(4) దిద్దబడిన, కొట్టివేసిన, తిరిగి రాసిన జవాబులకు మార్కులు ఇవ్వబడదు.

14. రెండవ ప్రపంచ యుద్ధంలో ఒకే కూటమిలో లేని దేశములు ఏవి ? [ ]

(A) జర్మనీ – జపాన్ (B) బ్రిటన్ - ఫ్రాన్స్

(C) USSR - USA (D) USA – జ

15. జార్ పాలిత రష్యా గురించి ఈ క్రింది వానిలో సరిగా ఉన్న వాక్యం/వాక్యాలు [ ]

(i) అది రెండు ఖండాలలో విస్తరించి ఉంది.

(ii) జనాభా విషయంలో ప్రపంచపు మూడవ అతి పెద్ద దేశం.

(A) (i) మాత్రమే (B) (ii) మాత్రమే

(C) (i) మరియు (ii) (D) రెంటిలో ఏదీ కాదు

16. ఆర్థిక మాంద్య ప్రభావం నుండి తప్పించుకోగలిగిన దేశం [ ]

(A) జర్మనీ (B) USA

(C) USSR (D) వియత్నాం

17. "ఇదంతా అరేబియన్ రాత్రుల కథల లోని భూతం చేసిన మాయలా కనిపిస్తుంది. ఒక దశాబ్దం క్రితం వరకు మన ప్రజల మాదిరి గానే వీళ్ళు నిరక్షరాస్యులుగా, నిస్సహాయులుగా, ఆకలిగొన్న వారిగా ఉన్నారు." రష్యా విప్లవం అనంతరం మాస్కో గురించి ఈ విధంగా వ్యాఖ్యానించిన వారు [ ]

(A) జవహర్ లాల్ నెహ్రూ (B) M.N. రాయ్

(C) రవీంద్రనాథ్ ఠాగూర్ (D) అంబేద్కర్

18. ఆర్థిక మాంద్యం నుండి బయట పడటానికి J.M. కీన్స్ సూచించిన చర్యలలో లేనిది [ ]

(A) ప్రభుత్వం నిధులు ఖర్చు చేయడం

(B) ప్రభుత్వం ఉపాధిని కల్పించడం

(C) అన్ని పరిశ్రమలు ప్రభుత్వ నియంత్రణలో ఉండడం

(D) ఆర్థిక విధానం పురోగమించడంలో ప్రభుత్వం కీలకపాత్ర పోషించడం

19. మంచూ రాజ వంశం చేత పాలించబడిన దేశం [ ]

(A) చైనా (B) బ్రిటన్

(C) టర్కీ (D) ఆస్ట్రియా

20. పరిశ్రమల నియంత్రణ, భూ సంస్కరణలను సూచించే సిద్ధాంతం : [ ]

(A) సన్ (B) మిన్

(C) చుయి (D) జింగ్

21. గుయోమిండాంగ్ యొక్క సామాజిక మూలాలు : [ ]

(A) పట్టణ ప్రాంతాలలో ఉన్నవి (B) గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవి

(C) గిరిజన ప్రాంతాలలో ఉన్నవి (D) దేశమంతటా ఉన్నవి

22. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటన్ ప్రధాని [ ]

(A) రూజ్వెల్ట్ (B) ఉడ్రో విల్సన్

(C) చర్చిల్ (D) లింకన్

23. క్రిప్స్ దౌత్యం విఫలమైన తర్వాత గాంధీజీ ప్రారంభించిన ఉద్యమం : [ ]

(A) వందేమాతరం ఉద్యమం (B) ఉప్పు సత్యాగ్రహం

(C) క్విట్ ఇండియా ఉద్యమం (D) సహాయ నిరాకరణ ఉద్యమం

24. స్టాలిన్ గ్రాడ్ యుద్ధంలో నిర్ణయాత్మక విజయం సాధించి నాజీ దళాలను అడ్డుకున్న దేశము [ ]

(A) బ్రిటన్ (B) రష్యా

(C) ఫ్రాన్స్ (D) USA

25. ఆగ్నేయ ఆసియాపై ఆధిపత్యం సాధించాలన్న సామ్రాజ్యవాద కాంక్షలో భాగంగా వియత్నాంను ఆక్రమించిన దేశము : [ ]

(A) చైనా (B) జపాన్

(C) ఉత్తర కొరియా (D) ఫ్రాన్స్

26. ఈ క్రింది వానిలో 'న్యూడీల్' కు సంబంధించని అంశం : [ ]

(A) మాంద్యానికి గురైన వారికి పునరావాసం (B) ఆర్థిక సంస్థల సంస్కరణ

(C) ఆర్థిక పరిస్థితి కోలుకోవడానికి చర్యలు (D) వేగవంతమైన పారిశ్రామికీకరణ

27. జర్మనీలో హిట్లర్‌చే వాగ్దానం చేయబడని అంశం [ ]

(A) ఒక బలమైన దేశం

(B) వర్సెయిల్స్ సంధి ద్వారా జరిగిన అన్యాయాన్ని రద్దు చేయడం

(C) అందరికీ సమానత్వం

(D) అందరికీ ఉపాధి

28. ఫ్రాన్స్‌ను ఒంటరిని చేసిన తర్వాత జర్మనీ ఛాన్సలర్ బిస్మార్క్ ఈ క్రింది దేశాలతో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాడు. [ ]

(A) బ్రిటన్ మరియు రష్యా (B) ఆస్ట్రియా మరియు రష్యా

(C) జపాన్ మరియు బ్రిటన్ (D) ఆస్ట్రియా మరియు ఇటలీ

29. నానాజాతి సమితి ఏర్పడినప్పుడు అందులో సభ్యత్వంగల దేశం/దేశాలు [ ]

(A) జర్మనీ (B) రష్యా

(C) USA (D) పైవేవీ కావు

30. తెభాగ ఉద్యమకారులు పంటలో డిమాండు చేసిన వాటా [ ]

(A) 1/3 (B) 1/2

(C) 2/3 (D) 1/4

31. పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే రోజు : [ ]

(A) ఆగస్టు 13 (B) ఆగస్టు 14

(C) ఆగస్టు 15 (D) ఆగస్టు 16

32. చైనాలో మే 4 ఉద్యమకారులు ప్రతిపాదించిన సంస్కరణ/సంస్కరణలు [ ]

(A) సాధారణ భాష, లిపిలను అనుసరించడం (B) పాదాలను కట్టివేయడాన్ని నిషేధించడం

(C) వివాహంలో సమానత్వం (D) పైవన్నీ

33. "సారే జహాసే అచ్చా హిందూస్తాన్ హమారా" గీతరచయిత : [ ]

(A) మహ్మద్ ఇక్బాల్ (B) చౌదరీ రెహ్మత్ ఆలీ

(C) ఠాగూర్ (D) బంకిం చంద్ర చటర్జీ